www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 104 | సోమవారం | 10, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## అడవిలో తుపాకుల గర్జన : 31 మంది నక్సల్స్ మృతి

**బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్) :** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యు)పై చేపట్టిన భారీ కార్యక్రమంలో ఆదివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకోగా భద్రత బలగాలు 31 మంది నక్సలైట్లను కాల్చిచంపాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎదురుకాల్పుల ఘటనలో ఇద్దరు భద్రత సిబ్బంది కూడా మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇంత వరకు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 81 మంది నక్సలైట్లను భద్రత బలగాలు మట్టుబెట్టాయి. ఆదివారం ఉదయం నక్సలైట్ల వ్యతిరేక కార్యక్రమంపై వేర్వేరు భద్రత దళాల సంయుక్త బృందం వెళ్లినప్పుడు ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఒక అడవిలో తాజా కాల్పుల పోరు చోటు చేసుకుందని బస్తర్ రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి సుందర్ రాజ్ వెల్లడించారు. 'ఈ ఎన్‌కౌంటర్‌లో 31 మంది నక్సలైట్లు హతులయ్యారు' అని ఆయన తెలిపారు. ఘటన ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఆయుధాలు, పేలుడు వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పొలిటికల్ రిలేషన్ షిప్ పెట్టుకున్నాయి

- కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ టాపింగ్, ఈ ఫార్ములాపై కేసులు ఏమయ్యాయి.!
- కాంగ్రెస్,బిజెపిలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులే లేరు
- బీసీలతో ముస్లింలను పోల్చడం ఏంటి..?
- మేం బొట్టు పెట్టుకుంటాం... మాకు జన్మ నక్షత్రముంది... మొలదారం కట్టుకుంటాం
- ఒవైసీ,రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలపై కుట్ర చేస్తున్నాయి
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టు పట్టాయి
- తెలంగాణలో విద్యా వ్యవస్థ అర్బన్ నక్సల్స్ చేతిలో బంధీ అయ్యింది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించండి
- మీకోసం పోరాడుతున్న బీజేపీకి, మీ సంక్షేమం కోసం పనిచేస్తున్న మోదీకి మద్దతివ్వండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**నల్గొండ బ్యూరో,జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణలో కాంగ్రెస్,బిఆర్ఎస్ లు పొలిటికల్ రిలేషన్ షిప్ పెట్టుకున్నాయని కేంద్ర హెూంశాఖ సహా మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.కాలేశ్వరం,డ్రగ్స్, ఫోన్ టాపింగ్, ఈ ఫార్ములా కేసులు ఏమీ అయ్యాయని,ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల సమావేశంలో దిశానిర్దేశం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ జాబితాలో బీసీల్లో,ముస్లింలను ఎట్లా కలుపుతారని..? మీ జాతి ఏందన్నా... మీ అయ్య జాగీరనుకుంటున్నారా..! మేం హిందువులం,బొట్టు పెట్టుకుంటాం. మాకు జన్మ నక్షత్రం ఉంటుంది. గోత్రనామా లుంటాయి. మొలదారం కట్టుకుంటాం. ఇది మా జాతి.ఒక జాతికి,ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూర?త్వపు పార్టీ కాంగ్రెస్‌ది అన్నారు.అసలు హిందువులకు,ముస్లింలకు పోలికే మిటి..? హిందువులు అడుక్కోవాలా..? బిచ్చగాళ్లను చేద్దామనుకుంటున్నారా..? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దుయ్యబట్టారు.

బీసీ సంఘాలు, నాయకులు ఏం చేస్తున్నారు,ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా...ఎలక్షన్స్ వచ్చినప్పుడు వస్తారా.. ఇదేం పద్ధతని విమర్శించారు.ఈ పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారని పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి, హిందువులకు అన్యాయం చేశారని గుర్తు చేశారు.హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందించకపోవడంతో ప్రస్తుతం ఒవైసీ,రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని చూస్తున్నారని,ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీశాయన్నారు.అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యాయంపై సానుభూతి తెలుపుతుంటే... బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయని మండిపడ్డారు.బీసీలు,హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై,బీసీ సంఘాల తీరును తప్పుపట్టారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థులే లేరు,దేశ చరిత్రలో అధికార పార్టీకి

అభ్యర్థులు ఎందుకు రావడం లేదు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్ లు,ఈ రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందన్నారు.రెండు పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి.. నిరుద్యోగ భ్రుతి 4 వేలు ఎందుకు ఇవ్వలేదు.14 నెలల పాలనలో ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి కాంగ్రెస్ 56 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు.ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయాలని కోరారు.2 లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ ఏమైందని, కేవలం 25 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇచ్చి 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని దుష్ప్రచారం చేసుకున్నారు.

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నరని,కాలేజీలు మూతపడుతున్నయ్, పైసలివ్వనిదే సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని సర్టిఫికెట్లు లేకుండా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేకపోవడతో విద్యార్థులంతా అల్లాడుతున్నరు. ఓట్ల కోసం మీ వద్దకొచ్చే కాంగ్రెస్ నేతలను,మీ భవిష్యత్తును దెబ్బతీయడానికి మీరెవ్వరని నిలదీయండని పేర్కొన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులను నిండా ముంచుతున్న ప్రభుత్వం కాంగ్రెస్. రెండో పీఆర్సీ నివేదిక తెప్పించుకోకుండా,అమలు చేయకుండా గత బీఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను దారుణంగా మోసం చేసిందని చెప్పారు.

ఉద్యోగులకు 5 డి ఏ లకు బదులు1 డి ఓ ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు.

2023 మార్చి లో రిటైర్ ఉపాధ్యాయుల,ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు అందక గోస పడుతు న్నారని,డబ్బులివ్వక,ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ కాలాన్ని 65 ఏళ్ల కాలానికి పెంచారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇట్లనే చేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ అదే బాటలో నడుస్తూ,ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని,

ఉపాధ్యాయులు,ఉద్యోగులు జీపీఎఫ్‌లో తాము దాచుకున్న సొమ్మును, సైతం ఇవ్వకుండా నెలల తరబడి వాళ్ల ఉసురు తీస్తోంది.ఉద్యోగులు తమ ఆరోగ్యం దృష్ట్యానో,కుటుంబ అవసరాల దృష్ట్యానో,పిల్లల పెళ్లిళ్ల కోసమో జిపిఎఫ్ లో దాచుకున్న వారి డబ్బులను వారే విత్ డ్రా చేసుకుందాం అంటే చెల్లించలేని అసమర్థత స్థితిలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

తెలంగాణలో రెగ్యులర్ ఎంఈఓలు,డిప్యూటీఈవోలు, రెగ్యులర్ డిఇవోలు లేక పర్యవేక్షణ కరువై పాఠశాలలు దారుణంగా తయారయ్యాయని అన్నారు. విద్యాశాఖకు మంత్రి లేడన్నాడు.

కుల గణన పేరుతో బీసీ జనాభాను తగ్గించే కుట్రకు తెరతీసారని, కేసీఆర్ సర్కార్ చేపట్టిన ఎస్కేఎస్ సర్వేలో 51 శాతం బీసీల జనాభా ఉంటే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో 46 శాతం ఎట్లాఅన్నారు.ఎన్నికల సంఘం రాష్ట్రంలో 3.35 కోట్ల మంది ఓటర్లున్నారని చెబుతోంది.రేవంత్ సర్కార్ మాత్రం 3.7 కోట్ల మంది జనాభా మాత్రమే ఉన్నారని, మేధావులు,గణాంకాలు మాత్రం రాష్ట్ర జనాభా 4.3 కోట్లుందని అంటున్నారు.ఈ లెక్కన 60 లక్షల మంది ఎటుపోయినట్లు,కాంగ్రెస్ ప్రభుత్వం చంపేసిందా.. అన్నారు.

ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, పులి సరోత్తమ్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, కంకణాల నివేదితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మూటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,డి సి జి బి జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో కొల్లూరి మల్లేష్ మిత్ర కూతురి, కుమారుని నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ ఎండి బురాన్, యువజన విభాగం నియోజవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ , మండల నాయకులు దడిగ మధు, బొట్ల మహేష్, బందెల శివ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

**శ్రీ లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్**

**నల్గొండ టౌన్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతరైన గొల్లగట్టు జాతర (పెద్దగట్టు) రాష్ట్ర పండుగగా గుర్తించాలని,జాతర నిర్వాహణకు రు.100 కోట్లు కేటాయించాలని శ్రీ లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ నర్సయ్య యాదవ్ డిమాండ్ చేశారు.




ఆదివారం నల్గొండలోని యాదవ సంఘం భవన్‌లో జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.శ్రీ లింగమంతుల స్వామి చరిత్రను పాఠ్యాంశాలు చేర్చాలని కోరారు.లింగమంతుల స్వామి దేవాలయ జాతర ఈనెల16 నుండి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు ఎల్.గోవర్ధన్ నాయకులు ఎస్ సుధాకర్ యాదవ్,ఎల్బీ యాదవ్,జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్,నాయకులు జె.చందు యాదవ్,అల్లి. వేణుయాదవ్, అల్లి సుభాష్ యాదవ్,కాశి రాములు యాదవ్,పంకజ్ యాదవ్,పిల్లి రామరాజు యాదవ్, లక్ష్మీనారాయణ,శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు యాదవ్,బెల్లి నాగరాజు యాదవ్, పద్మ,ఎడ్ల శ్రీనివాస్,జి. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**- రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్**

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు . కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపికా కిషోర్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మ కంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య కరుణాకర్ అశోక్, సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య ఎర్నా%శీ% వెంకటేష్, జువ్వి దేవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.



## మంత్రి బండి సంజయ్ కుమార్‌కు జన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తరపున వరంగల్, ఖమ్మం, నల్గొండ,ఉపాధ్యాయ-అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆదివారం నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వాగతం పలికి చాలువలతో సన్మానం చేశారు. అదేవిధంగా పార్టీకి ఆకర్షితులై అంకిరెడ్డి గూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి, మరియు కొందరు టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు శ్రీ కైరం కొండ అశోక్ నేత,



అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా బి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కంచర్ల గోవర్ధన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకుని మల్లేష్ యాదవ్, రాధారపు సత్తయ్య, దిండు భాస్కర్, పప్పు వంశీ, రంగయ్య, దామోదర్ రెడ్డి, మరియు పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**


**దేవరకొండ ఫిబ్రవరి 9(వార్త వేదిక సూర్య):** ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరము, మాజీ వార్డు సభ్యులు సత్యం, వడ్యా బాలు, జోహార్ లాల్,వెంకటేష్, శీను తదితరులు పాల్గొన్నారు.


## మోరి తీశారు.. గాలికే వదిలేశారు..

**మోత్కూరు ఫిబ్రవరి 09 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కల్యాణ లక్ష్మి పక్కన రోడ్డు వెడల్పులో భాగంగా కాంట్రాక్టర్ మోరిని తీశారు.. దానిని పూడ్చడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు సజ్జనం మనోహర్, దంతురి కృష్ణ గుజ్జ సత్యనారాయణ, జిలానిలు ఆరోపించారు.

ఆదివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ మోరి"ని రెండు నెలలు క్రిందట తీశారని..మోరి నుండి దుర్వాసన భరించలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయం పలుమార్లు కాంట్రాక్టర్ చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ మోరి పై నుండి గల్లీ వెళ్లే దారి ఉందని ఆ దారి బంద్ కావడంతో చుట్టూ తిరిగి ఇళ్లలకు చేరుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నామన్నారు.





మోరి తీసి వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ

### కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయం లో శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మహాశివ



లింగానికి అభిషేకం చేసి మహా పడిపూజ జ్యోతిని వారి చేతుల మీద ఆదివారం వెలిగించారు,లి ఎంతో అంగరంగ వైభవంగా కన్నుల పండగ చూడముచ్చటగా నిర్వహించారు, లిఅనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శాలువా తో శివ స్వాములు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల నరసింహ చిన్నోడు నరసింహ చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాదళ్ ఉపాధ్యక్షులుగా గద్దగూటి స్వామి ముదిరాజ్ ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా ఇటికల నగేష్ నియమాక పత్రం

**కొత్తపేట డివిజన్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా ఆదివారం కొత్త పేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఇటికల నగేష్ నియమాక పత్రంను




అందుకున్నారు ఈ కార్యక్రమం ఎల్బీనగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కుకు డాల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పల్లె అజయ్ కుమార్ కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ స్వామి నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి క్షేత్రంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**వలిగొండ,జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ త్రిశక్తి క్షేత్రంలో నవాలయ ఆవరణం శ్రీ విద్యాపురం సహస్ర శ్రీ యాగసహిత 12వ వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భమున – ఆదివారం (ద్వాదశి) : ఉదయం 9 గం.లకు ముగ్గురమ్మల





మూలమూర్తులకు సహస్ర కలశాభిషేకం,పెరినీనాట్యం చెగోమ్మాపవన్ బృందంచే అలంకారము ప్రదోష కాలార్చన, చతుషష్టి పూజ, వేదస్వస్తి, రాజోపచారములు, హారతి, మంత్రపుష్పం, ఏకాంతసేవ తీర్థప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో బిన్నూరి గోపాలకృష్ణ కమలాకర్ శర్మ డాక్టర్ శ్రీనివాస గుప్తా అనురాధ మనోహరి అర్చకులు దత్తాత్రేయ శర్మ హరి శర్మ కృష్ణ కాంత్ రాకేష్ లోకనాథ్ భక్తులు సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## శుభోదయ హౌసింగ్ కాలనీ పేస్ త్రి ప్రారంభం

### సామాన్యులకు సొంతింటి కల సహకారం

### అతి తక్కువకే ఇంటి నిర్మాణం

**నల్గొండ టౌన్,జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని దుప్పలపల్లి రోడ్డు శుభోదయ హౌసింగ్ కాలనీ పేస్ త్రి,ని ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. 100కు పైగా ప్లాట్లతో విశాలమైన రోడ్లతో, అతి తక్కువ ప్రైస్ లో కన్స్ట్రక్షన్ తో,ఇండ్ల నిర్మాణం,పార్కులు, ప్లేగ్రౌండ్స్,సౌకర్యం కల్పిస్తూ వెంచర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్లాట్లను కొనుగోలు చేశారు. అవకాశాన్ని వినియోగించు కోవాలని నిర్వాహకులు బషీరుద్దీన్ కొనుగోలు దారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకు సొంతింటి కల నెరవేర్చేందుకు మేం



చేపట్టే వెంచర్లలో అతి తక్కువ ధరలో నాణ్యమైన ఇండ్లను,స్థలాలను విక్రయిస్తున్నామని పేద ప్రజలు దీనిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రసాద్, రాజలింగం, వెంకన్న, శ్రీధర్ రెడ్డి, ప్లాట్ల కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి

## పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### గ్రామాలలో సభలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జీలు

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెల్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ఇన్చార్జీలు ఎండి హన్ను, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, సందగళ్ళ సతీష్ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పిలుపు నిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ఎన్నికల ఇంచార్జ్ లు ఎండి హన్ను, సిలివేరు నరసింహ లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కంకణ బత్తుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, ఆందోల్ మైసమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ఈడుదుల హరి ప్రసాద్, రామస్వామి లచ్చిరెడ్డి, వహీద్, అంజాత్ ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**ఏనగండి తండాలో....**

**గడపగడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకెళ్లాలి: బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడపగడపకు తీసుకువెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, మండలంలోని ఏనగండి తండా గ్రామ ఎన్నికల ఇన్చార్జి బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎనగండి తండా గ్రామంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కరెంటు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, హమునాయక్, నాను నాయక్, రఘు నాయక్, గుణామ సక్కు నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద కొండూరు గ్రామంలో....**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్ద కొండూరు గ్రామ ఎన్నికల ఇన్చార్జి సందగళ్ళ సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడూరు ధామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పెద్ద కొండూరు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జీలు సతీష్ గౌడ్, ఆవుల యేసు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డీ. మాజీ సర్పంచ్ బద్దం పాండురెడ్డీ, పిన్నింటి సత్తి రెడ్డి, కే వెంకట్ రెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, పోలబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ, అభివృద్ధి పథకాలను

## ప్రజలకు వివరించాలి

**- బొంగు జంగయ్య గౌడ్, మలిగే మల్లేష్**

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ లింగోటం స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జులు బొంగు జంగయ్య గౌడ్, మలిగే మల్లేష్, పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రమేష్ గౌడ్ ఈ కార్యక్రమానికి ఎన్నికల సమన్వయకర్త ఇన్చార్జిగా బొంగు జంగయ్య గౌడ్ గారు మలిగే మల్లేష్ గారు సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, జిల్లా నాయకులు భీమిడి ప్రదీప్ జి, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం , మండల ప్రధాన కార్యదర్శి ఎర్రవిక్రమ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్, బొడిగే ఆనంద్ గౌడ్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చొప్పర జనార్ధన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు తూర్పుంటి రమేష్, తూర్పుంటి ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి ఉప్పు చిన్ని కృష్ణ, చేవెల్లి వెంకటేశం, కుర్నాల రవీందర్ ,పులిగిల్ల లింగస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పులిగిల్ల ఇస్తారి, గంగాపురం నరహరి, ఢిల్లీ మల్లారెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి శ్రీనివాస్, చొప్పరీ రామలింగం, రాచకొండ ప్రవీణ్, చొప్పరి సాయికుమార్, పిట్టల శ్రీను, దేవరకొండ లక్ష్మీ నారాయణ, మల్లయ్య, గారు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

## బడుగులకు న్యాయం

**దేశంలోనే మొదటిగా ఎస్సి వర్గీకరణ కట్టుబడి**

**బీసీలకు 42% అమలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**

**మోత్కూరు ఫిబ్రవరి 09 (వార్త వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు మాదిగ ఉపకులాల కు విద్యా ఉద్యోగం అవకాశాలలో న్యాయం జరుగుతుందని 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఎట్టకేలకు కాంగ్రెస్ తోనేన్యాయం జరుగు తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామేల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ చేసిన ప్రకటనను నిలబెట్టుకున్నారన్నారు వర్గీకరణపై నలుగురు మంత్రు లతో కమిటీ హైకోర్టు జడ్జి షమీమ్ అక్తర్ తో ఏకసభ్య కమీషన్ వేశారని అన్నారు. కమీషన్ రిపోర్ట్ ఇచ్చిన అతి తక్కువ కాలంలో ఈ నెల 4 న వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి మాదిగలకు న్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తే బీసీ కులగణనకు చేస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆమోదం తెలిపారని అన్నారు నాడు భూస్వాములకు ,పెత్తందారు లకు వ్యతిరేకంగా ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అరుట్ల రామచంద్రా రెడ్డి ,కమలదేవి, బి.ఎన్. రెడ్డి వారు అగ్రకులాల లైన పేద వర్గాలకోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. మాదిగ లకు అన్యాయం 30 ఏళ్ల నుండి ఏ, బి.సి.డి వర్గీకరణ కోసం ఎం. ఆర్.పి.ఎస్.అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కృషి చేశారనన్నారు. ఈ వర్గీకరణ పై రాష్టాలు వారీగా అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు 01-10- 2024న తీర్పు వారం రోజులలోనే హైకోర్టు జడ్జితో కమీషన్ వేసి నేడు కీలక బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపారంటే ఇది చారిత్మక నిర్ణయమన్నారు. 2023 సం...లో..అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేసి రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం తెలిపారని అన్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించారని... కేంద్రం అమలు చేసిన, చేయకపోయినా వారిష్టమని..



తమ పార్టీ బీసీలకు 42,% అమలు తీరుతామని ముఖ్యమంత్రి నిర్ణయంతో బడుగు, బలహీన వర్గాల నుంచి ఆనందం వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మోత్కూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిక్కేరు బిడ్జి"ని 30 పడకల ఆసుపత్రిని, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేస్తానని తెలిపారు. నేను నిరుపేద కుటుంబానికి వచ్చి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయి వచ్చానని చెప్పారు.నియోజకవర్గానికి నేనే బాస్"ను కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు ఏం భయపడ వద్దని వారికి అండగా ఉంటానని భరోషా కల్పిం చారు. రానున్న స్థానిక మున్సిపల్, ఎన్నికల్లోకష్టపడ్డా కార్యకర్తలకు బీ ఫామ్స్ నా చేతుల మీదుగా ఇస్తానని తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరె క్టర్, బాలెంల విద్యాసాగర్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలి మల్లు, గుట్టం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక నాయకులు బయ్యాని రాజు, పల్లపు సమ్మయ్య, సుంకిశాల అనిల్ ముద్దం జయశ్రీ, కురిమిళ్ల ప్రమీల, పద్మ, పట్టూరి అంజయ్య, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నేతలు కృషిచేయాలి

**- పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలో ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ మండల స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మౌనిక రమేష్ గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్, పబ్బు శేకర్ గౌడ్, బండి రాజు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి గౌస్ ఖాన్, మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్, చౌట లింగం గౌడ్, నెల్లి గణేష్, గట్టు సాయి, మండల ప్రధాన కార్యదర్శులు వర్కల రాము, మోట మహేందర్, ఆవుల రాజు, ఏలే మురళీకృష్ణ, పబ్బతి వెంకటేశం గౌడ్, సామకుర మధు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు, అక్రమ మద్యం స్వాధీనం, కేసులు నమోదు

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి ప్రతిరోజు అనుమానిత కిరాణా షాపులు, హోటళ్ళలో, ఇండ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా నిల్వ చేసి అమ్ముతున్న మద్యం



బాటిళ్ళను, బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తొర్పునూరి లింగయ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిలువచేసి అమ్ముతున్న సుమారు 8లీటర్ల క్వార్టర్ సీసాల మద్యంను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

## జిల్లా అధ్యక్షుని మార్చాలంటూ బిజెపి నాయకుల మౌన దీక్ష

**నలగొండ టౌన్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన నేపథ్యంలో ఆదివారం నలగొండ బిజెపి కార్యాలయంలో నాయకుల మధ్య పోరు రచ్చకెక్కింది.



బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని మార్చాలంటూ ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో మౌన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం లేని వ్యక్తికి, రెండోసారి అధ్యక్ష పదవి కట్టబెట్టడం తగదన్నారు. జిల్లా అధ్యక్షునికి పార్టీ నియమ నిబంధనల ప్రకారం సరియైన వయసు లేదని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకొని అధ్యక్షున్ని మార్చాలని మార్పు కొరకు పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**- ఎండి బాబా షరీఫ్**

**చౌటుప్పల్, జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో గ్రామంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారము స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని లిదేవలమ్మనాగారం స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు యండి బాబషరిఫ్ మరియు కానుగు శేఖర్ ఉడుగు వెంకటేశం గౌడ్ యండి ఏజాష్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవలమ్మనాగారం గ్రామంలో లికాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి అన్నారు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తల పని చేశారో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి అభ్యర్థులు గెలుపు కోసం అదే విధంగా పని చేయాలని అన్నారు., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపురి కాలనీలో మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చిత్రపురి కాలనీలో రో హౌసెస్ కు వెళ్లారు. అమ్మా పెట్టదు అడుక్కోనివ్వదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. మునిసిపాలిటీ అధికారులు కలుగజేసుకొని మొత్తంగా వీధి వీధికి బందోబస్తు, సిమెంట్ రోడ్లతో పాటు రో హౌస్ నుండి ఎల్ఐజీ వరకు రహదారినీ ఏర్పాటు చేయాలని, మార్గ మధ్యంలో ప్రభాకర్ రెడ్డి విగ్రహం దగ్గరలో క్యామ్బియాంట్ అమరాంతిన్ వారు ఎలక్ట్రిసిటీ హై టెన్షన్ వైర్ క్రింద గల స్థలాన్ని స్థానిక నాయకులు కుమ్మక్కై వారి సహకారంతో తమ ప్రాజెక్టులో కలుపుకోవడం జరిగిన విషయం తెలిపారు. తదుపరి చిత్రపురి ఎల్ఐజి, ఈడబ్లుఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 1912 ఫ్లాట్స్ గల సముదాయానికి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అభిప్రాయ సేకరణ ప్రకారం స్థానికంగా నీరు విద్యుత్ శక్తి, రోడ్ల నిర్వహణ సరిగానే ఉందని, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయం, దానిపై ఉన్న పై అంతస్తులో నిర్వహిస్తున్న బడి పిల్లల నెలసరి ఫీజులు మొత్తంగా ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ వాళ్ళు కైవసం చేసుకుంటున్నారనీ ఫిర్యాదు చేశారు. కావున ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహణ కూడా స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వాళ్లకు అప్పజెప్పితే బాగుంటుందని విన్నవించుకున్నారు. తదుపరి దాదాపు రూ.40 లక్షల మున్సిపల్ బడ్జెట్ కమ్యూనిటీ హాల్ కట్టడానికి విడుదల చేసినా ఆ మొత్తం ఏమైందో కానీ నామమాత్రపు అసంపూర్తి కట్టడం జరిగిందని, ఈ కట్టడం పూర్తి చేయాలని స్థానికులు మొర పెట్టుకున్నారు. ఇక పోతే బస్తీ దవాఖాన పేరుకు మాత్రం ఉందని, సుస్తీ పడి సాగుతుందని, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

ఈ సందర్భంగా స్థానికులకు ఎల్ల వేళలా అండదండలుగా భారత రాష్ట్ర సమితి తరఫున మేముంటామని మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణ మూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, రామ సుబ్బ రెడ్డి, సందీప్, సుమ నళిని, బోడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, కుంభగల్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి:లింగంగౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 09(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న రైతులకు చేస్తానన్న రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదని,రైతు భరోసా ఎకరాకు పదిహేను వేలు ఇస్తానని పన్నెండు వేలు మాత్రమే ప్రకటించారని, రైతు భరోసా ఇప్పటికే ఒక పంట ఎగ్గొట్టారని.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థానంలో ఉచితంగా ఇస్తానని చెప్పిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సంవత్సరం దాటిన ఆచరణ రూపంలో రాలేదని,పోడుభూము లకు పట్టాలిస్తానని,ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు.

ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ మహిళలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఊసే లేదన్నారు. వెంటనే వీటిని అమలు చేయాలని లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు..

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రజాభవన్ లో జనతా హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంత్ రెడ్డి, ఎం.మేథీని రెడ్డితో కలిసి ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరంలో పేదలకు ఉచితంగా వివిధ సేవలను పేద ప్రజలకు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఇలాంటి వైద్య శిభిరాలను వినియోగించుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.




ప్రజలందరూ తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డిని, జనతా హృదయాలయ ఫౌండేషన్ టీంను ఆయన అభినందించారు.

# గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనది

**- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పిఏ పల్లి మండల పరిధిలోని వద్దిపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి క్యాంపు ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్న శ్రీ సత్య సాయి సేవ సంస్థ వారిని అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.





పిఏ మండలంలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మాజీ ఎంపీపీ తెర సత్యం,నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియ నాయక్,నల్గొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, PACs చైర్మన్ మణిపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మాజి సర్పంచ్ ఆంజనేయులు,గురువయ్యా,సత్య సాయి సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రావు, సేవాదళ్ వాసుదేవ రావు, లక్ష్మినారాయణ, కృష్ణ కుమార్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేకల భాస్కర్ రాయుడు సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు ఫిబ్రవరి 09( వార్త వేదిక సూర్య):** పేదల సమస్యపై నిరంతరం కృషి చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మేకల భాస్కర్ రాయుడు సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, అన్నారు. ఆదివారం నాడు మోత్కూరులో భాస్కర్ రాయుడు దశ దిన ఖర్మ సందర్భంగా సీపీఐ కార్యాలయం (క్రె.ఆర్. భవనం)లో ఆయన చిత్రపటానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మేకల భాస్కర్ రాయుడు మోత్కూరు పట్టణ కేంద్రంలో ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగి ఐన భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై పార్టీలో చేరి మొదటి నుండి తుది శ్వాస విడిచే వరకు ఉద్యోగైన కూడా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ ,అసెంబ్లీ ,ఎంపీ ఎన్నికల సందర్భంగా పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసేవారని, పేర్కొన్నారు.



మోత్కూరు ,అడ్డగూడూరు ప్రాంతాలల్లో భూ స్వాములకు, వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదల పక్షాన నిలబడిన బహుజన బిడ్డ భాస్కర్ రాయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మోత్కూరు మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,పట్టణ కార్యదర్శి పులకరపు మల్లేష్ ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు గొలుసుల యాదగిరి , టైలర్ సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షులు తాడూరు లక్ష్మీ నర్సయ్య, ఏ.ఐ.టి.యు.సి ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు బోయిన ఉప్పలయ్య సీపీఐ స్థానిక నాయకులు సంఘం నాయకులు నిలిగొండ అశోక్ బోయిని వెంకన్న, హరీష్, మల్లెబోయిన అంజయ్య , నర్సింహ్మా , మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



# జనంపల్లి గురుకులంలో రసాభాసగా పేరెంట్స్ మీటింగ్

**రామన్నపేట,ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ రసభాసగా మారింది. ఈ సందర్భంగా పేరెంట్స్ మాట్లాడుతూ పాఠశాలలోనిసమస్యలను ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని అన్నారు. పేరెంట్స్ ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో ప్రిన్సిపల్ రెగ్యులర్ గా ఉండడం లేదని, అప్పుడప్పుడు ఫ్రెండ్స్‌తో వచ్చి పాఠశాలలో మద్యం సేవిస్తున్నారని పేరెంట్స్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాలలో,సంక్షేమ వసతి గృహాలలో, ప్రభుత్వ పాఠశాలలలో తనిఖీలు చేపట్టగా, జనంపల్లి గురుకులంలో కలెక్టర్ ,ఎంఈఓ, సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని తెలిపారు. అధికారులు వెంటనే ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని సమస్యలు పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరారు.




# కొత్తపేట్ డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా ఇటికల నగేష్

**ఎల్ బి నగర్ ఫిబ్రవరి 09(వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్ డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా ఇటికాల నగేష్ నియమితుల య్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ రెడ్డి, ఎల్బీ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కుకుడాల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గద్దగూటి స్వామి ముదిరాజ్, ఎల్బీనగర్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పల్లె అజయ్ కుమార్, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమాలు

**- ఏర్వ కుమార స్వామి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** మానవ సేవే మాధవ సేవ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆదివారం అరాంఘర్‌లో పేదలకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవలో భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మేము చేస్తున్నం మీరు చెయ్యండి అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జ్యోతి,



మంజుల, అనిత, సునీత శర్మ, దినేష్ రెడ్డి వంటి దాతలు సహకారం అందించారన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్, దినేష్ రెడ్డి, గౌరీ ప్రేమ దేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా కోట సాయి కుమార్ నియామకం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పద్మశాలి సంఘం యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా కోట సాయి కుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 17 వ అఖిల భారత పద్మశాలి



మహాసభ, 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 9 వ తేదీన కార్వాన్ నుండి తెలంగాణ అఖిల భారత పద్మశాలి సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, ఊరేగింపు నిర్వహించనున్నటు తెలిపారు. ప్రతి ఒక పద్మశాలి సోదరుడు పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన సంఘం, యువజన సంఘం ప్రచార కార్యదర్శిగా కోట సాయి కుమార్‌ను, జక్కా నవిన్‌ను నియమించారు.

# బడక సత్తమ్మకు ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి ఆదివారం 09:** సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బడక వెంకన్న మాతృమూర్తి బడక సత్తమ్మ లేని లోటు తీర్చలేనిది సుద్దాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడక వెంకన్న మాతృమూర్తి సత్తమ్మ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాల్గొని సత్తెమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బడక వెంకన్న,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రాం రెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,సంజీవ రెడ్డి,సుద్దాల బిసి సెల్ అధ్యక్షుడు కోమడ్ల పల్లి మధు,యాదాద్రి జిల్లా జై గౌడ్ ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సానుభూతి తెలిపారు.






# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 9(వార్త వేదిక సూర్య):** వరంగల్ సభలో రెడ్డి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలకు నిరసనగా భూధాన్ పోచంపల్లిలో రెడ్డి సంఘం ఆధ్వర్యంన నేతాజీ ప్రధాన చౌరస్తా లో ఆదివారం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తీన్మార్ మల్లన్న ఫ్లెక్సీ చిత్రపటంపై పూలమాల వేసి కొందరు నాయకులు చెప్పులతో కొట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కుల భేదాలు లేకుండా అన్నదమ్ముల కలిసి ఉండే రెడ్డిల మీద చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే మల్లన్న తీరు మారకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రామసాని చంద్రశేఖర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు నోముల నాగిరెడ్డి,ఏనుగు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శి కొమురెల్లి శేఖర్ రెడ్డి , కోశాధికారి






కేసారం కొండల్ రెడ్డి , నాయకులు కందాడి భూపాల్ రెడ్డి , సామల మల్లారెడ్డి, ఏనుగు కిషన్ రెడ్డి,బొక్క బాల్ రెడ్డి, సామల రాజిరెడ్డి,ఏనుగు శ్రీనివాసరెడ్డి , నోముల బస్వా రెడ్డి,రామి డి పాండు రెడ్డి, సామల సుధాకర్ రెడ్డి, రామి డి యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# ఉసిరిలే వాగుపై బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి: సిపిఐ డిమాండ్

**భువనగిరి, ఫిబ్రవరి 9 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామం నుండి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి ఉసిరిలే వర్రె వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం బస్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రజలచే సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ బస్వాపురంగ్రామానికి సమీపంలో ఉన్న ఉసిరిలే వర్రె వాగును భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 25 సంవత్సరాల క్రితం గెలిచిన మండల ప్రాదేశిక సభ్యులు ఏషాల అశోక్ పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని సంవత్సరం క్రితం వాగుపై పెద్ద రంధ్రం పడిన పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం బస్వాపురం



రిజర్వాయర్ నుండి నీళ్లు విడిచిపెట్టడంతో ఇట్టి వాగుపై నుండి నీరు వెళ్లడంతో రాకపోకలు నిలిచిపోయినాయని వర్షాకాలంలో పెద్ద వర్షం పడితే నీళ్లు పైకి రావడంతో ప్రయాణికులకు అలాగే వ్యవసాయ పొలాలదగ్గరికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం కోసం డబ్బులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు శాఖ కార్యదర్శి చిక్క బిక్షపతి మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ వార్డ్ మెంబర్ రాసాల కృష్ణ గ్రామ ప్రజలు పులి లక్ష్మీనరసయ్య మర్రి వెంకటేశం హరిలాల్ రాంపల్లి సత్తయ్య రాసాల శ్రీశైలం ఉడుత రామచంద్రయ్య ముదిగొండ బాలకృష్ణమచ్చ శ్రీను రాసాల బుచ్చయ్య కస్తూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 9(వార్తా వేదిక సూర్య):** నల్గొండ మున్సిపల్ వర్కర్స్ పట్టణ కమిటీ సమావేశం ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో పేర్ల సంజీవ అధ్యక్షతన ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి సలీమ్ మాట్లాడుతూ... 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000/-ల వేతనం అమలు చేయాలని, మొదటి వారంలో వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్య తనిచ్చి డబుల్ బెడ్రూం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఆదివారాలు, పండుగల సెలవులు అందరికీ ఇవ్వాలని, కార్మికులకు రెయిన్ కోట్లు, స్వెటర్లు, సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె, ఇతర సామాగ్రిని అందజేయాలనికోరారు.

వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, సానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధన్యత ఇచి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాత్రి డ్యూటి చేసే వారికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలి. పని ప్రదేశాలలో రెస్ట్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన (మట్టి) ఖర్చులు నిమిత్తం రూ.30,000/-లు ఇవ్వాలని, కర్మ-ఖండలు పూర్తి అయ్యే







వరకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు.కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తూ తేది: 13-07-2020న సర్క్యులర్ ఇచ్చారు. కానీ తేది: 02.02.2024న మెమో నెం:6603 ఇచ్చాక అనేక మున్సిపాల్టీలలో కార్మికుల స్థానంలో రీప్లేస్మెంట్ చేయడంలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తక్షణమే సవరణ చేసి సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.

స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించి వారి సేవలను కొనసాగించాలని, ప్రతినెల అద్దె రూపంలో చెల్లిస్తున్న (ఇయంఐ) రూ. 10,000/- లను నేరుగా స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు ఇవ్వాలి. మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలను వీరికి అమలు చేయాలి.కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ లేబర్ జీతం మాత్రమే చెల్లిస్తూన్నారు. వీరికి డ్రైవర్ వేతనం రూ.19,500/-లు చెల్లించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అవుట రవీందర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పందుల లింగయ్య, జీడిమెట్ల నర్సింహా, సుధాకర్, గదారి రమేష్, ఇస్రం పాండు, చెట్టిపల్లి రాజు, పెరిక బిక్షం, దాసరి రాజు, కత్తుల సావిత్రి, గదరి మంజుల తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఫిబ్రవరి 9 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెపురి రాజయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మృతునికి నివాళి అర్పించి, మృతుని కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్, మాజీ ఉపసర్పంచ్, భీమనబోయిన నరసింహ, మాజీ పాల సంఘం చైర్మన్ కొండమీది సురేందర్, జడిగే మహేష్, మొగిలిపాక పెంటయ్య, గుండెపురి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఫిబ్రవరి 9 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన దబ్బుడి స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు భాస్కర్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని తల్లికి 5 వేల రూపాయల ఆర్థిక



సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న గౌడ్, కొండూరు సాయి గౌడ్, కూర రవి, గంగాపురం నారాయణ, కూర శ్రీనివాస్, కుసంగి శ్రీనివాస్, కూర వెంకటేష్, గంగరాజు సాయిలు, బోనగిరి యాదగిరి, రామ్ రెడ్డి, రాగాల శేఖర్, నానాచర్ల రమేష్, పబ్బు లింగస్వామి, పెద్దగోని లింగం, లగ్గోని రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతా రామచంద్ర స్వామీ కళ్యాణం

**వలిగొండ ఫిబ్రవరి 9 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అర్రూరు మధిర అప్పారెడ్డిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 5 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామికళ్యాణ



మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా, భక్తుల కనుల పండువగా బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్దాంతి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వెంకట్ నారాయణ, వెంకటేష్, భక్తులు భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్ర అలంకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తిని నరేష్ కుమారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ ఎమ్మెస్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కే



చాందు, నాయకులు బత్తుల వెంకన్న, పులిపలుపుల వీరస్వామి, కోయగూరి వెంకటేష్, మారోజు అనంత చారి, బత్తిని మహేష్, ఆవుల శ్రీధర్ ,బుర్ర శ్రీశైలం, గుజ్జల సంజీవరెడ్డి, నల్ల సైదులు, ఎండి మోసబ్, చిత్ర కంటి స్వామి, ఎండి అంజాద్, నాగరాజు, అశోక్, ప్రదీప్, శ్రీను, సాయి ,లింగస్వామి, మచ్చ గిరి తదితరులు పాల్గొనడం జరిగింది.



# కడారి బుచ్చయ్య యాదవ్ మృతి బాధాకరం

## నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన కడారి బుచ్చయ్య యాదవ్ మాజీ వాడి మెంబర్ మృతి చెందిన విషయం బాధాకరం వారు మృతి ఆయన అన్నారు స్థానికంగా అనంతరం వారి కుటుంబ సబ్యులకు పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు వారి వెంట. మాజీ సర్పంచ్ మట్టిపల్లి వెంకటయ్య , Pacs డైరెక్టర్ కడారి తిరుపతయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కడారి సైదులు యాదవ్ , గుండాల వెంకట్ యాదవ్, అప్పనాల తిరుమల , బొడ్డుపల్లి ఏడుకొండలు , జబ్బు ఉమ్మయ్య యాదవ్ , కడారి శ్రీనివాసులు , ఎర్ర విజయ్ గారు, పగిళ్ల చంద్రయ్య, కడారి మల్లేష్ యాదవ్, నేనావత్ నాగార్జున, బాలు, తులసి రామ్, జక్కుల అంజి యాదవ్ భీనమోని శివ యాదవ్, కడారి అచ్చయ్య యాదవ్, కడారి శేఖర్ యాదవ్, బొడ్డుపల్లి మహేష్, కడారి హరీష్, చిన్న కడారి మల్లేష్ యాదవ్, సంక బుడ్డి లింగం యాదవ్, పగిళ్ల వెంకట్ రాములు, కడారి యాదయ్య, కడారి వెంకటయ్య, ఆయిల్ గిరి గౌడ్, సంక బుడ్డి తిరుపతయ్య, కడారి బిక్షమయ్య నేనావత్ లోక్య నాయక్

# ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):**

పట్టణ కేంద్రంలో ధర్మారెడ్డి పల్లి గ్రామ ప్రథమ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి కిరణ్మయి దంపతుల సిల్వర్ జూబ్లీ (25) వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ మెన్ బాతుక



లింగస్వామీ, బి ఆర్. ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ , పి ఏ సి ఏ చైర్ మెన్ కందా ల భూపాల్ రెడ్డి, నాయకులు ముత్యాలా మహిపాల్ రెడ్డి, పగ్గిళ్ల సుధాకర్ రెడ్డి, సామాల మల్లారెడ్డి, నోముల మాధవరెడ్డి, సూర్వి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# త్రిపురారం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు రెమడాలా రమేష్ ఆధ్వర్యంలో సంబురాలు

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 9(వార్తా వేదిక సూర్య):** దేశ రాజధాని ఢిల్లీ లో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలలో నిన్న ఘనవిజయం సాధించిన సందర్బంగా మండల కేంద్రం లో బీజేపీ శ్రేణులు ఆనందం తో స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు రెమడాలా రమేష్ మాట్లాడుతూ.. ఆప్ అవినీతి పరిపాలనని అంతం చేసిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు,మోదీ సూపరిపాలనకు దేశ ప్రజలు అందరు ఆకర్షితులు అవుతున్నారని, బీజేపీ అంత్యోదయ సిద్ధాంతం, దేశ హిత పరిపాలనను అందరు మెచ్చుకుంటున్నారని, బీజేపీ పరిపాలననే దేశాన్ని సుబిక్షం గా అగ్రరాజ్యం గా నీలబేడుతుంది అని త్వరలో తెలంగాణ లో కూడా బీజేపీ జెండా ఎగురుతుంది అని అన్నారు. అదే విదంగా బీజేపీ నాయకులు అందరు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కిలారి సైదులు,సిద్ధాంతి క్రిష్ణ,మేకల రామక్రిష్ణ,పొనుగోటి హరీష్, ఊర్దండు రామక్రిష్ణ, మేకల మధు,మెరుగు మహేష్, కొప్పు సోమయ్య, వల్లపుదాసు హుస్సేన్, మామిడి మహేష్,వంకుడోటు వసంత్, ఇస్లావత్ లోకేష్, బొంత శంకర్, పెద్దపంగా వెంకట్,బోస్క నాగరాజు, సమర్థపు క్రాంతి , కల్వకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ నియోజకవర్గం చందంపేట్ మండల పరిధిలో గల మునావత్ తండ కు చెందిన మునావత్ శారద,చంద్రు నాయక్ ల కుమార్తె బేబి-శంకర్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ,బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రవింద్రకుమార్ నాయక్ ఈ కార్యక్రమంలో మోతిరాం నాయక్, నర్సింహా నాయక్, బాలు, తులసిరాం,భాను నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున, జగన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవరకొండ (వార్తా వేదిక సూర్య):